ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 01-09-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో మునిసిపాలిటీలు , పంచాయితీలలో BC లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రస్తుతం ఉన్న గరిష్ట పరిమితిని ఎత్తివే సే బిల్లును శాసనమండలి ఈరోజు మూజు వాణీ ఓటుతో ఆమోదించింది.

2. మహిళల ఆర్థిక , సామాజిక అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే ఆదర్శవంతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
3. ప్రజలకు పారదర్శక సేవలు అందించడానికి రెవెన్యూ , స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసంధానం చేసే ప్రత్యేక సాఫ్ట్ వేర్‌ను రూపొందిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
4. తెలంగాణ రాష్ట్రంలో చివరి నాలుగు సంవత్సరాలు అంటే 12వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు స్థానిక హక్కు కల్పించే నిబంధనను సుప్రీంకోర్టు సమర్థించింది.

**COUNCIL:**

రాష్ట్రంలో మునిసిపాలిటీలు , పంచాయితీలలో BC లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ప్రస్తుతం ఉన్న గరిష్ట పరిమితిని ఎత్తివే సేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులను శాసనమండలి ఈరోజు మూజు వాణీ ఓటుతో ఆమోదించింది. శాసనసభ ఈ బిల్లులను నిన్న ఆమోదించిన విషయం తెల్సిందే. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను CBIకి

అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై BRS సభ్యుల ఆందోళన మధ్య ఎలాంటి చర్చ లేకుండానే శాసన మండలి ఐదు బిల్లులను ఆమోదించింది. దీంతో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం గవర్నర్ ఆమోదానికి వెళ్లింది. అనంతరం శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది.

**MSL**

**భట్టి విక్రమార్క**

మహిళల ఆర్థిక , సామాజిక అభివృద్ధి అంశం లో తెలంగాణను దేశంలోనే ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో ఈరోజు మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ కు వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి 122 కోట్ల రూపాయలు విడుదల చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని, ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు.

PN

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ప్రజలకు మెరుగైన పారదర్శక సేవలు అందించడానికి వీలుగా రెవెన్యూ , స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసంధానం చేసేలా ప్రత్యేక సాఫ్ట్ వేర్‌ను రూపొందిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూభారతి పోర్టల్ లో సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరుస్తున్నామని

మంత్రి తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఈ అంశంపై రెవెన్యూ ,
స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగం, ఎన్ఐసి అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భూ భారతి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు రాకుండా పోర్టల్ నిర్వహణ మరింత సులభతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి అధికారులకు సూచించారు.

PN

**CM:**

ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 60 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధంతో ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి మనుగడకు ముప్పు ఉందని ఆయన అన్నారు. ఇండి కూటమి అభ్యర్థి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఓటు వేయాలని ఆయన కోరారు. హైదరాబాద్ లో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం రాష్ట్ర అధిపతుల సంయుక్త విలేకరుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... సైద్ధాంతిక విభేదాలను పక్కనబెట్టి సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని కోరారు. కాగా, ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... తాను రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నానని అన్నారు.

**DESK**

**KTR:**

కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసును సిబిఐ దర్యాప్తుకు అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో తమ పార్టీ చట్టబద్ధంగా, రాజకీయంగా ఈ సమస్యను ఎదుర్కొంటుందని బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. తమకు న్యాయ వ్యవస్థ పట్ల, తెలంగాణ ప్రజల పట్ల నమ్మకం ఉందని అన్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చుట్టు ముట్టిన

అవకతవకలు, వైఫల్యాలపై దర్యాప్తు చేయడానికి కేసును సిబిఐ కి అప్పగించాలని శాసనసభ తీర్మానించిన సంగతి తెలిసిందే.

**X**

**KAVITHA:**

కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి మాజీ మంత్రి హరీష్ రావు , ఎంపీ సంతోష్ కారణమని BRS MLC కవిత ఆరోపించారు. ఈరోజు హైదరాబాద్‌లో విలేకరులతో ఆమె మాట్లాడుతూ... తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కు దగ్గరగా ఉన్న కొద్దిమంది నేతల కారణంగా ఆయన అప్రతిష్ట పాలు అవుతున్నారని అన్నా రు. తన తండ్రిపై సీబీఐ దర్యాప్తు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కవిత స్పందిస్తూ. .. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించ నున్నట్లు ప్రకటించిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు ఎవరు స్పందించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు.

**PN**

**BANDI:**

కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తును సీబీఐకి అప్పగించా లన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో బీజేపీ వాదన రుజువైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతికి భారత రాష్ట్ర సమితి పార్టీ మాత్రమే బాధ్యత వహించాలని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సత్యానికి తలొగ్గి కేసును సీబీఐకి అప్పగించడానికి అంగీకరించిందని బండి సంజయ్ సామాజిక మాధ్యమం 'X'లో పేర్కొన్నారు.

**X**

**NCERT:**

విద్యా వ్యవస్థలో డిజిటలైజేషన్ ఏకీకరణ ను, కృత్రిమ మేధస్సును ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు . ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి NCERT 65వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.

బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్

**NSD**

**PROTEST:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈరోజు తమకు పాత ఫించన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ... హైదరాబాద్ సచివాలయం ప్రవేశ ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. పాత పించన్ విధానం ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరుతూ వారు కరపత్రాలు పంపిణి చేశారు. 2004 సెప్టెంబర్ 1న ఈ విధానాన్ని తొలగించి కంట్రిబ్యూటరీ పించన్ విధానం సిపిఎస్ ను తీసుకొచ్చారు.

**PN**

**జనగామ జిల్లా**

కాళేశ్వరంపై అసెంబ్లీ లో మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నం  దుకు నిరసనగా ఈరోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు  జనగామ  జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో రాస్తా రోఖో నిర్వహించారు. దీంతో  హైదరాబాద్- హను మకొండ -సిద్దిపేట సూర్యాపేట జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

పిటిసి, జనగామ

**SC:**

తెలంగాణ రాష్ట్రంలో చివరి నాలుగు సంవత్సరాలు అంటే 12వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు స్థానిక హక్కు కల్పించే నిబంధనను సుప్రీంకోర్టు ఈరోజు సమర్ధించింది. ఈ నిబంధన ద్వారా రాష్ట్ర కోటా కింద వైద్య, దంత కళాశాలల్లో ప్రవేశం పొందవచ్చు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, న్యాయమూర్తి కె. వినోద్ చంద్రన్ లతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని అనుమతించి 2024 లో సవరించిన 2017 తెలంగాణ వైద్య, దంత కళాశాలల ప్రవేశాల నిబంధనలను సమర్ధించింది.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 1st SEP, 2025**
**SDP:HR (Released at 16:29) PAGE NO: 01**

**SC:** The Supreme Court today upheld the Telangana government's domicile rule permitting students, who have studied for the last four years up to Class 12 in the State, for admissions in medical and dental colleges under state quota. A bench comprising Chief Justice B R Gavai and Justice K Vinod Chandran allowed the appeal of the State government and upheld Telangana Medical and Dental Colleges Admission (Admission into MBBS & BDS Courses) Rules, 2017, amended in 2024. The impugned rules entitled only those students, who have studied for last four years up to Class 12 in State to admissions in the medical and dental colleges under State quota. The detailed judgment is awaited. DESK 9

**NAIDU:** Andhra Pradesh Chief Minister Chandrababu Naidu today completing 30 years since taking the first oath as Chief Minister. Naidu was Finance Minister in Chief Minister N T Rama Rao's Cabinet. Recalling the political events which took place on September 1, 1995 in the combined Andhra Pradesh State, IT and Human Resources Development Minister Nara Lokesh reminisced that thirty years ago on this day, Chandrababu Naidu took oath for the first time as Chief Minister, marking dawn of an era that reimagined Andhra Pradesh's ambitions and accelerated its rise. He has brought an IT revolution to combined Andhra Pradesh State and implemented reforms in electricity sector and earned a reputation as a 'visionary'. He has left an indelible mark on Telugu people, he added. DESK 10

**PROTEST:** After contractors, government employees from various departments staged a protest demanding the implementation of the Old Pension System (OPS) at Secretariat's main entrance today. They Distributed pamphlets pressing for the restoration of OPS. OPS was discontinued on September 1, 2004, and replaced with the Contributory Pension System (CPS). All India New Pension Scheme Federation South incharge Raghunanthan said the union will continue its protest till the demand is accepted. PN7

**KTR:** In the backdrop of State government's decision for a CBI probe into Kaleshwaram issue, BRS working president and MLA K Taraka Rama Rao today said the party will fight legally and politically and added that they have faith in the judiciary and the Telangana people. The Telangana Assembly has decided to hand over the Kaleshwaram Lift Irrigation Project case to the Central Bureau of Investigation (CBI) for a detailed probe into the irregularities and failures surrounding the mega project. X7

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 1st SEP, 2025**
**SDP:HR (Released at 17:19) PAGE**

**COUNCIL:** Telangana state Legislature passed bills relating to removing cap on reservations in Municipalities and Panchayats to provide 42 per cent reservations to BCs. The Legislative Council passed four Bills in this regard today. The Bills have been passed by voice vote in the Council without any discussion while opposition BRS members protested near the well of the House against CBI enquiry into irregularities in construction of Kaleswaram lift irrigation project. With this, the matter of enactment providing 42 per cent reservation in Local body elections has gone to State Governor. Later the Council was adjourned sine die.MSL 8

**WEATHER:** Heavy to Very Heavy Rainfall very likely to occur at isolated places in Bhadradri Kothagudem, Jayashankar Bhupalpally, Mulugu, and Peddapalli districts of Telangana in next 24 hours. Meteorological department issued Orange alert to these districts. Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Hanumakonda, Jagityal, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mancherial, Nirmal, Nizamabad, and Warangal districts of Telangana. The Meteorological department issued yellow alert.Southwest monsoon has been Vigorous over Telangana. Extremely Heavy Rainfall and Very Heavy Rainfall occurred at isolated places and Heavy Rainfall occurred at a few places in Khammam district and Bhadradri Kothagudem respectively. Heavy to Very Heavy Rainfall occurred at isolated places in Jagtial district of Telangana. PN 12

**CM:** Chief Minister Revanth Reddy urged all 60 MPs from Telugu-speaking States to vote according to their conscience in the upcoming Vice-Presidential election, saying the very identity of Telugu people in national politics was at stake. He called upon all political parties to support INDIA bloc candidate and former Supreme Court judge B Sudershan Reddy for the vice-president's post. Addressing media persons at a joint press conference of Congress, Communist Party of India (Marxist), and Communist Party of India (CPI) State presidents in Hyderabad Revanth said Sudershan Reddy who spent 53 years serving the constitution, is an ideal candidate. Chief Minister asked political parties to keep aside differences of ideology elect Sudershan Reddy as the vice-president of India," he said. Later, Vice Presidential candidate Justice Sudarshan Reddy said he is contesting the elections only to protect the Constitution. DESK 12

**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar has said the BJP stands vindicated after the State government hand over the probe into the Kaleshwaram project to the CBI. He alleged that Bharat Rashtra Samithi (BRS) is solely responsible for the massive corruption in Kaleshwaram. He said the Congress government has bowed to truth and agreed to hand over the case to CBI, Bandi Sanjay posted on 'X'. X

**LAXMAN:** BJP Rajya Sabha MP Dr. Laxman said that the Congress is not sincere about the BC reservation Bill in Telangana. Dr. Laxman told media today, the Congress government has been taking a dual stance on the BC bill from the beginning. CM Revanth should take full responsibility for not only introducing the bill but also ensuring that the bill is passed. The BJP is committed to 42 percent reservation for BCs, he said. He demanded government submit all the evidences on Kaleshwaram project corruption case to the CBI. PN

**NCERT:**Union Education Minister Dharmendra Pradhan has emphasized the need for integration of digitalisation and introduction of Artificial Intelligence in education system. Pradhan said this while addressing 65th foundation day celebration of National Council of Educational Research and Training (NCERT) in New Delhi today. On the occasion, Pradhan launched PM eVidya mobile application, DIKSHA 2.0 along with various other initiatives in advancing the quality of education and curriculum development across the nation. He also lauded the role of NCERT in the advancement of India's education sector.(**Byte - Dharmendra Pradhan)NSD**

**KAVITHA:** BRS MLC Kavitha alleged former minister Harish Rao and former MP Santosh Rao are responsible for the Kaleshwaram project fiasco. Speaking to newsmen in Hyderabad today, Kavitha said her father and former Chief Minister Chandrasekhar Rao got tainted image due to few people close to him. Kavitha was reacting to by the State government's move for CBI inquiry against her father. Kavitha cricitisied the BRS leaders for failing to react after State government handed over the case to CBI and condemned the party's failure to react . She said the State government move is pre planned and pre meditated. PN 8



**GST COLLECTION -** India's goods and services tax (GST) collections has surged by 6.5 percent to over one lakh 86 thousand crore rupees in August this year in comparison to same month last year. According to the Union Finance Ministry, the gross domestic revenue was recorded at around one lakh 37 thousand crore rupees, while the gross import revenue was over 49 thousand crore rupees.

The net GST collection also up by 10.7 per cent to one lakh 66 thousand crore rupees. NSD

**HEADLINES:**

1. State Legislature Council passes bills relating to removing cap on reservations in Municipalities and Panchayats to provide 42 per cent reservations to BCs.
2. BRS working president Taraka Rama Rao says party will fight legally and politically on handing over Kaleshwaram Lift Irrigation project case to CBI.
3. Supreme Court upholds Telangana government's domicile rule permitting students, studied for the last four years up to Class 12 in the State, for admissions in medical and dental colleges under State quota.
4. Union Education Minister Dharmendra Pradhan emphasizes on the need for integration of digitalisation and introduction of Artificial Intelligence in education system.

**ORDER**

COUNCIL – KTR – KAVITHA – BANDI – LAXMAN – SC - CM

**BREAK**

NAIDU – PROTEST – SC – NCERT – WEATHER – GST - OTHER ITEMS IF ANY….